


శ్రీ అనంతలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్
ప్రేమలు పెళ్ళిళ్ళు
STUDIO
Roophala

నటీనటులు :

పద్మశ్రీ **అక్కినేని నాగేశ్వరరావు**
యస్. వి. రంగారావు
శ్రీధర్
రాజబాబు
అల్లు రామలింగయ్య
రామకృష్ణ
భానూప్రకాష్
సాక్షి రంగారావు

జయలలిత
శారద
నిర్మల
మనోరమ
జి. వరలక్ష్మి
గీతాంజలి
సుంకరలక్ష్మి
అనూరాధ
ఝాన్సీ
సంధ్యారాణి
బేబీరాణి

విడుదల : అన్నపూర్ణ ఫిలిమ్స్

ప్రేమలు - పెళ్లిళ్లు

కథ

డాక్టర్ మధు ఆదర్శభావాలు గల అభ్యుదయవాది. తల్లికి యిష్టం లేకపోయినా – కులంగాని పిల్ల – నవనాగరిక యువతి – అయిన ఇందిరను పెళ్ళిచేసుకున్నాడు. వెర్రితలలు వేసిన ఆధునికతలో తల మునకలుగా పడిపోయిన ఇందిర యిద్దరు పిల్లల్ని కని మధుని అప్పులపాలు చేసి – అహంభావంతో భర్తని వదిలేసి విడాకులిచ్చి పుట్టింటికి చేరింది. ఆ ఆవేదనలో మానసిక బాధకు గురి అయిన మధు – మత్తు యింజెక్షనుకు లోబడిపోయాడు – మధు చెల్లెలు సరోజ అనూరాధను తప్పించి – తల్లి విడిచి వెళ్ళిపోయిన పిల్లలకు తల్లిగా ఆ యింట యిల్లాలిగా తీసుకువచ్చింది– అనూరాధ బిడ్డలకు తల్లి అయింది గానీ, భర్త అనురాగాన్ని పొందలేకపోయింది – అందుకు కారణం ఏమిటి ?

గాఢంగా ప్రేమించిన ఇందిర భర్తను వదిలి ఎలా జీవించింది ?
మధులో పరివర్తన కలిగిందా ?
అనూరాధ జీవితంలో ఆనంద చంద్రోదయం అయే అవకాశం లేదా ?

శ్రీ అనంతలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్‌వారు నిర్మించిన "ప్రేమలు - పెళ్లిళ్లు" చూసి తెలుసుకోండి.

● పాటలు ●

పాట నెం. 1

రచన సి. నారాయణరెడ్డి

పాడినవారు : రామకృష్ణ, సుశీల

పల్లవి: చిలికి చిలికి చిలిపివయసు
వలపు వాన ఔతుంది
వలచి వలచి చెలియ మనసు
పూలపల్లకి ఔతుంది

చరణం : పొంగే కెరటం తీరంకోసం పరుగులు
తీస్తుంది
పూచే కుసుమం తుమ్మెదకోసం
దారులు కాస్తుంది
అందమంతా జంటకోసం ఆరాట
పడుతుంది——॥చిలికి॥

చరణం : తుంటరి పెదవి జంటనుకోరి తొందర
చేస్తుంది
దాచిన తేనెలు దోచేదాకా ఓపనంటుంది
రోజు రోజు కొత్తమోజు రుచులేవో
యిస్తుంది...॥చిలికి॥

పాట నెం. 2

రచన : దాశరధి

పాడినవారు : రామకృష్ణ, సుశీల

పల్లవి : మనసులు మురిసే సమయమిది
తనువులు మరిచే తరుణమిది
నీ కౌగిలిలో యవ్వనమంతా
పువ్వై విరిసే వేళ యిది

చరణం : తెలిమబ్బు జంట గగనాలవెంట
జత జేరుతున్నది
హృదయాలు రెండు యీ తీరమందు
పెనవేసుకున్నవి....
సెలయేటి జంట ఆ కోనలందు
కలబోసుకున్నది...
పరువాలు రెండు ఒక దారివెంట
పయనించుచున్నవి
నీలాల నీ కళ్లలో
నీ రూపమే వున్నది
ఆశలే – పెంచుకో – మోజులే – పంచుకో
॥మనసులు॥

చరణం : యీ అంద చందాలలో
యీ ప్రేమ బంధాలలో
ఉయ్యాల లూగిందిలే –
నేడు నా జీవితం ...

నా సొగసులన్ని యీనాటినుండి
నీ సొంతమాయెలె
మన జంటచూసి యీ లోకమంత
పులకించిపోవులే –
నిండైన మన ప్రేమలు –
నిలిచేను కలకాలము...
తోడుగా – నీడగా – జోడుగా – సాగిపో
॥మనసులు॥

పాట నెం. 3
రచన : ఆచార్య ఆత్రేయ
పాడినవారు : రామకృష్ణ

పల్లవి : మనసులేని దేవుడు –
మనిషికెందుకో మనసిచ్చాడు
మనసు మనసును వంచనచేస్తే
కనులకెందుకో నీరిచ్చాడు – ॥మనసు॥

చరణం : మనిషికీ, దైవానికీ
ఏనాటినుంచో వైరము

వీడి కోరిక వాడు తీర్చడు
వాడి దారికి వీడు వెళ్లడు.... ॥మనసు॥

చరణం : ప్రేమనేది వున్నదా ?
అది మానవులకే వున్నదా ?
హృదయముంటే తప్పదా ?
అది బ్రతుకుకన్నా గొప్పదా?.... ॥మనసు॥

చరణం : ఏమిటో యీ ప్రేమ తత్వం
ఎక్కడుందో మానవత్వం ?
ఏది సత్యం ? ఏది నిత్యం ??
చివరికంతా శూన్యం.... శూన్యం....
॥మనసు॥

పాట నెం. 4
రచన : సి. నారాయణరెడ్డి
పాడినవారు : సుశీల

పల్లవి : ఎవరున్నారు పాపా మీ
కెవరున్నారు ?
చీకటి కమ్మిన కళ్లున్నాయి – ఆ కళ్లలో
కావలసినన్ని కన్నీళ్లున్నాయి....
॥ఎవరున్నారు॥

చరణం : కన్నతల్లి వెళిపోయింది బంధాలన్నీ
తెంచుకొని, తనను తానె వంచించుకొని
ఉన్న తండ్రి పడి వున్నాడు మనసున
చేదు నింపుకొని తనను తానే చంపుకొని
ఈ ఇంటిలోన నేనొక ఇల్లాలినైనా
మీ తల్లిని కాలేనమ్మా, కన్నతల్లిని
కాలేనమ్మా – ॥ఎవరున్నారు॥

చరణం : ఉదయించే కిరణాలై ఎదుగుతున్న
పాపలు మీరు
ముసిరే పొగమంచులోన మసకేసి
పోతున్నారు
ఏ యింటనైనా యీ కలతలువున్నా –
ముందు బలిఅయ్యేది పిల్లలే –
ఏ పాపమెరుగని పాపలె.... ।ఎవరున్నారు।

పాట నెం. 5

రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : ఘంటసాల, సుశీల

ఎవరు నీవు నీ రూపమేది
　ఏమని పిలిచేది నిన్నేమని పిలిచేది

నేనని వేరే లేనే లేనని
　ఎలా తెలిపేది మీ కెలా తెలిపేది

నిదురపోయిన మనసును లేపి
　మనిషిని చేసిన మమతవు నీవో

నిదురే రాని కనులను కమ్మని
　కలలతో నింపిన కరుణవు నీవో

పూజకు తెచ్చిన పూవును నేను
　సేవకు వచ్చిన చెలిమిని నేను

పసివాడే ఆ పసిపాపలకై
　దేవుడు పంపిన దాసిని నేను

చేదుగ మారిన జీవితమందున
　తీపిని చూపిన తేనెవు నీవు

వడగాల్పులలో వడలిన తీగకు
　చిగురులు తొడిగిన చినుకె మీరు

కోరిక లేక కోవెలలోన
　వెలుగై కరిగే దీపం నీవు

దీపంలోనీ తాపం తెలిసీ
　ధన్యను చేసే దైవం మీరు

శ్రీ 'పద్మనాభ', విజయవాడ-3.

సాంకేతిక నిపుణులు

కథ :	శ్రీమతి మాదిరెడ్డి సులోచన
మాటలు :	ఆచార్య ఆత్రేయ
పాటలు :	ఆచార్య ఆత్రేయ, సి. నారాయణరెడ్డి, దాశరధి
ప్లేబ్యాక్ :	ఘంటసాల, రామకృష్ణ, పి. సుశీల
సంగీతం :	యం. యస్. విశ్వనాధం
నృత్యం :	హీరాలాల్, చిన్ని-సంపత్
పబ్లిసిటీ :	అన్నపూర్ణా ఎడ్వర్టయిజర్స్
ప్రెస్ పబ్లిసిటీ :	అన్నపూర్ణా ప్రెస్‌రిలేషన్స్ (భరద్వాజ)
పబ్లిసిటీ :	రూప్‌కళా
చీఫ్ ఎడిటర్ :	మా ర్తాండ్
ఎడిటర్ :	నరసింహారావు
కళ :	జి. వి. సుబ్బారావు
మేకప్ :	కె. ఎన్. చౌదరి, గోపాల్, నారాయణ, టి. రాము
రీరికార్డింగ్ :	స్వామినాధన్, (విజయా గార్డెన్స్)
అవుట్‌డోర్ యూనిట్ :	శారదా ఎంటర్‌ప్రైజెస్
స్టుడియో లేబొరేటరీ :	సారధి స్టూడియోస్
ప్రొసెసింగ్ :	యస్. రాజన్న
ఆఫీస్ మేనేజర్ :	ఎన్. వి. పి. శాస్త్రి
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ :	కె. ఎల్. ఎన్. శాస్త్రి
అసోసియేట్ ప్రొడ్యూసర్ :	కె. శివరామకృష్ణయ్య
అసోసియేట్ డైరెక్టర్ :	ఏ. కోదండరామిరెడ్డి
అసిస్టెంటు డైరెక్టర్స్ :	మురారి, ప్రసాదరావు

నిర్మాత : డి. భాస్కరరావు

దర్శకత్వం : వి. మధుసూదనరావు